## మాజీ సిఎం జగన్‌ను కలిసిన రమేష్‌రెడ్డి



మాజీ సిఎం జగన్‌కు పుష్పగుచ్ఛం అందచేస్తున్న రమేష్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణానికి చెందిన వైసిపి రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్‌రెడ్డి బుధవారం నంద్యాల జిల్లా డోన్‌కు వచ్చిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. ఈ సందర్భంగా తాడిపత్రి నియోజకవర్గానికి సంబంధించి పలు విషయాలపై వైఎస్ జగన్‌తో చర్చించినట్లు తెలియవచ్చింది.

## తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం



కార్యక్రమంలో పాల్గొన్న ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడిటీచర్లు

తాడిపత్రిటౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని తాడిపత్రి సిడిపిఒ ఎస్.సాజిదాబేగం పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా బుధవారం బుగ్గరామలింగేశ్వర స్వామి ఆలయం సమీపంలోని ఎన్‌టిఆర్ ఫంక్షన్‌హాల్ వద్ద తల్లిపాల వారోత్సవాలపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టించడం వల్ల కలుగు లాభాలను తెలియచేశారు. తల్లిపాలల్లో పిల్లల ఎదుగుదలకి, పోషణకు కావాల్సిన కొవ్వు, నీరు చక్కెర ప్రోటీన్లు, మినరల్స్ సమపాళ్లలో వుంటాయన్నారు. తల్లిపాలు రోగ నిరోధక శక్తి కలిగి వుంటాయన్నారు. ఎవరైతే స్త్రీలు శిశువుకు తల్లిపాలు ఇస్తారో వారిలో రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్ వచ్చే అవకాశాలు తక్కువగా వుంటాయన్నారు. శిశువుకు కనీసం రెండు సంవత్సరాల వయసు వచ్చేవరకు తల్లిపాలు ఇవ్వడం కొనసాగించాలని ఆమె తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు లక్ష్మీ దేవి, ఎం.నాగేశ్వరి, కె.విజయకుమారి, శంషాద్‌బేగం, పి.ఉమాదేవి, బి.వెంకట లక్ష్మి, బి.విజయకుమారి, కె.రామలక్ష్మమ్మ, బ్లాక్ కోఆర్డినేటర్ వై.పల్లవి, సీనియర్ అసిస్టెంట్ ఎస్‌హెచ్‌ఏ ఆన్సర్‌బాష, 5 మండలాల అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంటల సాగుపై రైతులకు అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు

పుట్లూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త

ప్రస్తుతం ఖరీఫ్‌లో సాగవుతున్న వ్యవసాయ పంటలపై అనంతపురం వ్యవసాయాధికారి లక్ష్మీనరసింహ రైతులకు అవగాహన కల్పించారు. బుధవారం మండలంలోని కోమటికుంట్ల గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కార్యాలయంలో రైతులతో సమావేశమై వ్యవసాయశాఖలో అమలవుతున్న పథకాల గురించి రైతులకు తెలియచేశారు. అలాగే భూసార పరీక్షలు ఏ విధంగా చేయాలి, ఎంత మోతాదులో ఎరువులు వాడాలి తదితర అంశాలను రైతులకు వివరించారు. అనంతరం మొక్కజొన్న పంటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిని కాత్యాయని, వ్యవసాయ విస్తరణ అధికారి చిన్ననాగిరెడ్డి, విహెచ్‌ఏ సునీత, రైతులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణం కోసం ఆర్థికసాయం

తాడిపత్రిటౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త



ఆర్థిక సాయం అందచేస్తున్న నాగార్జునరెడ్డి

తాడిపత్రి పట్టణం నంద్యాల రోడ్డులోని విశాల్ మార్ట్ ఎదురుగా వున్న సాయినగర్ కాలనీలో యక్కలూరు రంగ నాయకులు అనే వ్యక్తి సొంతింటి నిర్మాణం కోసం బుధవారం రాయలసీమ ఉద్యమనేత, టిఎన్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తిప్పిరెడ్డి నాగార్జునరెడ్డి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. యల్లనూరురోడ్డులోని రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ కార్యాలయంలో యక్కలూరు రంగనాయకులుకు ఈ ఆర్థిక సాయం అందచేశారు. సాయినగర్ కాలనీలో వున్న యక్కలూరు రంగనాయకులుకు చెందిన తన ప్లాట్‌ను రిజిస్ట్రేషన్ చేయించడంతో పాటు ఇంటి నిర్మాణానికి నాగార్జునరెడ్డి ఆర్థిక సాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో రఫ్ నాయకులు పుట్లూరు భాస్కర్‌రెడ్డి, భగత్‌సింగ్‌నగర్‌కు చెందిన వై.నరసింహులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం



విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

పుట్లూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త

పుట్లురు మండలం కోమటికుంట్ల గ్రామానికి చెందిన చాకలి ఆదినారాయణ, యల్లమ్మ దంపతుల కుమారుడు నవీన్ పుట్టినరోజు సందర్భంగా తాడిపత్రి మండలం ఆవులతిప్పాయపల్లి గ్రామంలోని శ్రీరమణ మహర్షి అనాధశరణాయంలోని 120 మంది విద్యార్థులకు బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న నవీన్ తన పుట్టిన రోజు వేడుకలను ఇలా అనాధ పిల్లల మధ్య జరుపుకోవడం అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ట్రస్ట్ సభ్యులు నవీన్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు నరేష్, పవన్, ప్రవీణ్, షరీఫ్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీగుర్రప్పస్వామి విగ్రహ ప్రతిష్ఠ

పుట్లూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త

పుట్లూరు మండలం తక్కళ్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో శ్రీగుర్రప్పస్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని బుధవారం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం హాజరైన భక్తులకు నిర్వాహకులు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



## ఇటుకలపల్లిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



ఇటుకలపల్లిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, ఆగస్టు 06 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ మండలం ఇటుకల పల్లి గ్రామం లో మండల వ్యవసాయ అధికారి ఏ.వెంకట్ కుమార్ ఆధ్వర్యంలో ఇటుకులపల్లి గ్రామ సర్పంచ్ భాస్కర్ రెడ్డి అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏ వెంకట కుమార్ గారు మాట్లాడుతూ వేరుశనగ కంది టమోటా మొదలు రైతులు బ్యాంకుల ముందు లోన్ తీసుకున్న రైతులు ఈనెల 13వ తేదీలో లోపు మీ పంటలకు ప్రీమియం చెల్లించుకుంది. అలాగే బ్యాంకులో లోన్ తీసుకుని తీసుకోని రైతులు ఈ నెల 30వ తేదీలోపు ప్రీమియం చెల్లించుకోవచ్చు అని తెలియజేశారు అలాగే ఇటుకలపల్లి ఆకుతోటపల్లి గ్రామాలలో వేసిన పంటలను పరిశీలించడం జరిగినది.నిన్న రాత్రి కురిసిన వర్షము పైరులకు బాగా ఉపయోగపడను అని తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత రాత్రి కురిసిన వర్షాలు వలన సాగు చేసినటువంటి పంటలు కంది వేరుశనగ ఆముదం మొక్కజొన్న పంటలు ఎరువుల యాజమాన్యం గురించి తెలియజేయడం జరిగింది వర్షాధార పంటలలో ఎకరాకు ఒక బస్తా 20:20:0:13 కానీ 10:26:26 కానీవేసుకోవాలని,అదేవిధంగా పంటల భీమా ఖచ్చితంగా చేసుకోవాలని తెలియచేయడమైనది. ఖరీఫ్ సీజన్లో సాగు చేసినటువంటి పంటలతో పాటు ఉద్యాన పంటలను కూడా రైతు సేవ కేంద్ర సిబ్బంది ద్వారా ఈ పంట నమోదు చేసుకోవాలని తెలియజేయడం జరిగింది.ఆదేశాల మేరకు ఈ పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగినది.ఆముదం పంటలో దాసరి పురుగు లేదా నామాలపురుగు నివారణకు తొలిదశలో పురుగు నివారణకు క్లోరాంత్రోనిలిప్రోల్ 0.4 ఇమామేక్టిన్ బెంజాయేట్ 1 గ్రామ్ ఇండోక్సికార్బ్ 0.5,1లీటర్ నీటికి కలిపి మొక్క బాగా తడిచేటట్లు పిచికారి చేయాలి.ఆముదంలో బూజు తెగులు నివారణకు ఫ్లూబెండిమేడ్ (ఫేమ్ ) పిచికారి చేసుకోవాలన్నారు.తెలియజేశారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి మురళీకృష్ణ, గ్రామ రైతులు,టీడీపీ నాయకులు ఆకుతోటపల్లి రాగే మురళి,చిన్ని కృష్ణ,రాజేంద్ర, వెంకట్ రాముడు మాధవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాచనపల్లిలో మీ సమస్య మా బాధ్యత

### ప్రజల నుంచి అర్జీల స్వీకరించిన నాయకులు



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, అగస్ట్ 06 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ మండలం రాచన పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతఆదేశాలమేరకుమీసమస్యమా బాధ్యత కార్యక్రమం టిడిపి నాయకులు బుధవారం గ్రేడ్1 పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ రఫీ తోకలసినిర్వహించిప్రజలనువారిసమస్యలను అడిగి తెలుసుకుని నమోదు చేసుకునిప్రజలనుంచిఅర్జీలుస్వీకరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ప్రజల వద్దకే వచ్చి వారి సమస్యలను తెలుసుకుని నమోదు చేసుకొని పరిష్కరించడంకోసమే రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మీ సమస్య మా బాధ్యత కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా కూటమి ప్రభు త్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు,పింఛన్లు,ఇళ్లస్థలాలు అర్హులందరికీ అందించ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు వివిధ సమస్య లపై నాయకులకు అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమములో గ్రామ కమిటీ అధ్యక్షులు మంజునాథ్, యాదవ సాధికార సమితి అధ్యక్షులు నాగరాజు, పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రి స్వామి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బుల్లెట్ రఫీ, టిడిపి నాయకులు రాజా, వీరేష్, వెంకట్ రాముడు, రమేష్, కిష్ట, వెంకట్, ఉపాధి హామీ సిబ్బంది సతీష్ కుమార్ రెడ్డి, సచివాలయం సిబ్బంది,మరియు గ్రామ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను తగ్గించాలి



విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద నిరసన తెలుపుతున్న సిపిఐ నాయకులు

పెద్దవడుగూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త

పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను తగ్గించడంతో పాటు స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని, అదానీతో జరిగిన విద్యుత్ ఒప్పందాలను రద్దుచేయాలని సిపిఐ రాష్ట్రసమితి పిలుపుమేరకు బుధవారం పెద్దవడుగూరు మండల కిష్టిపాడు విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద సిపిఐ మండల సమితి అధ్వర్యంలో మోకాళ్ళపై కూర్చుని నిరసన తెలిపారు. ఈ సంధర్భంగా సిపిఐ సీనియర్ నాయకులు వై.సూర్యనారాయణరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి వి.వెంకటరాముడుయాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో 15.485 కోట్ల భారం ప్రజలపై మోపిందన్నారు. అంతేగాక గృహాలకు స్మార్ట్ మీటర్లను బిగించేందుకు మోడీ ప్రభుత్వవిధానాలను తీసుకొస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను మరచి విద్యుత్ చార్జీల భారాలను మోపటం ప్రజలను మోసగించడమే అన్నారు. గతంలో చంద్రబాబునాయుడు ప్రతిపక్షంలో వున్నప్పుడు విద్యుత్ చార్జీల పెంపుదలను తీవ్రంగా వ్యతిరేకించారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును అడ్డుకోవాలని, అవసరమైతే పగలగొట్టాలని సూచించారు. అదానీతో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల సందర్భంగా తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును రద్దు చేస్తామని, అక్రమంగా జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. కాని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో 4 సార్లు విద్యుత్ చార్జీల భారాలను వినియోగదారులపై మోపారన్నారు. గృహ వినియోగాలకు సంబంధించి విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించేందుకు సిద్ధమయ్యారన్నారు. గత జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఆదానీతో చేసుకున్న ఒప్పందాల వల్ల రానున్న 25 ఏళ్లపాటు దాదాపు ఒక లక్షా పదివేల కోట్ల రూపాయల భారం ప్రజలపై పడుతుందన్నారు. ఈ ఒప్పందాలపై కూటమి ప్రభుత్వం కనీసం సమీక్షగాని, కనీసం నోరు మెదపడంగానీ చేయడం లేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని అదానీతో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయకార్యదర్శి పోలా రంగస్వామి, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు ఓబిరెడ్డి, ఆదినారాయణ, సిపిఐ నాయకులు హుసేన్‌పీరా, రంగనాయకులు, నారాయణస్వామి, అల్లాబకాష్, శేష్ గోపాల్, సుధాకర్‌గౌడ్, పెద్ద నాగేంద్ర, శరత్‌బాబు, బద్దెల రామాంజినేయులు, సంజన్న, సి.నాగేంద్ర, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు క్షేమం, తల్లికి లాభం



తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

నంబులపూలకుంట, ఆగస్టు 6 ప్రభాతవార్త

ఎన్‌పికుంట మండలం వెలిచెల్లమల సెక్టార్ పరిధిలో తాటిమానుగుంత అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ జయశ్రీ పాల్గొని మాట్లాడారు. ఆగస్టు ఒకటో తేదీ నుంచి ఏడో తేదీ వరకు నిర్వహించే తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా పుట్టిన బిడ్డకు వీలైనంత త్వరగా ముర్రుపాలు లేత పసుపు రంగుతో కూడిన పాలను బిడ్డకు పట్టించాలన్నారు. ఈ పాలు బిడ్డకు మొదటి టీకా అమృతంతో పోలుస్తారు బిడ్డకు అవసరమయ్యే ప్రోటీన్లు, విటమిన్లు పుష్కలంగా లభిస్తాయన్నారు. ఈ పాలల్లో లాక్టోజ్ ఉండడంతో కాల్షియం నిలువలు పెరుగుతాయని, బిడ్డ రక్తహీనత బారిన పడకుండా, తొలిదశలో శిశువును అంటువ్యాధుల నుండి కాపాడడమే కాకుండా నిమోనియా, డయేరియా వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి కాపాడుతాయన్నారు. తల్లి బిడ్డకు పాలు పట్టడం వల్ల భవిష్యత్తులో రొమ్ము, అండాశయ క్యాన్సర్లు, మధుమేహం వచ్చే అవకాశం తక్కువగా ఉంటుంది. తల్లులందరితో ర్యాలీ నిర్వహించారు. గర్భవతులు, బాలింతల గృహ సందర్శనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త అనసూయమ్మ, గ్రామంలోని లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి



తహశీల్దారు దేవేంద్రనాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

నంబులపూలకుంట, ఆగస్టు 6 ప్రభాతవార్త

ఏపీ యూడబ్ల్యూజే పిలుపుమేరకు జర్నలిస్టుల సమస్యలపైన ఎన్‌పికుంట తాహసిల్దార్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున విలేకరులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జర్నలిస్టులకు వెంటనే కొత్త అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని, ఇతర రాష్ట్రాల మాదిరిగా పెన్షన్ అమలు చేయాలని, ఇళ్ల స్థలాలను కేటాయించి, ఇళ్లను మంజూరు చేయాలని తదితర డిమాండ్లను వినతిపత్రం రూపంలో తహశీల్దారు దేవేంద్ర నాయక్‌కు అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దారు స్పందించి మీ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పత్రికలకు చెందిన జర్నలిస్టులతోపాటు ఎలక్ట్రానిక్ మీడియా వారు సైతం పాల్గొన్నారు.

## వైసీపీ పార్టీతోనే గ్రామ స్వరాజ్యం మక్బూల్ అహమ్మద్



బాబు సూర్యుడి మోసం గ్యారంటీ క్యూఆర్ కోడును ఆవిష్కరిస్తున్న దృశ్యం

నల్లచెరువు ఆగస్టు 06,ప్రభాతవార్త

మండల పరిధి తలమర్ల వాండ్ల పల్లి గ్రామ పంచాయతీలోని ఉప్పార్లపల్లి గ్రామంలో బుధవారం నల్లచెరువు మండల వైసీపీ పార్టీ కన్వీనర్ మండెం రవికుమార్ రెడ్డి వైసీపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ వై ఎస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన చంద్రబాబు షూరిటీమోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కదిరి నియోజకవర్గం వైసీపీ పార్టీ సమన్వయకర్త బి ఎస్ మక్బూల్ అహమ్మద్ హాజరయ్యారు. కన్వీనర్ మాట్లాడుతూ కూటమి పార్టీ 2024 ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ హామీ ఇచ్చాడని, కానీ కూటమి పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాది అయినా ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదన్నారు.కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని,కూటమి ప్రభుత్వం ఏడాదిన్నార పాలనలోనే ప్రజలలో తీవ్ర వ్యతిరేకత మూట కట్టుకుందన్నారు. సమన్వయకర్త బి ఎస్ మక్బూల్ అహమ్మద్ మాట్లాడతూ చంద్రబాబు అధికారంలో ఉంటే వర్షాలు రావని రాష్ట్ర వ్యాప్తంగా త్రాగడానికి నీళ్లు కూడా ఉండవన్నారు.గత ప్రభుత్వం 5 ఏళ్లలో 3లక్షల 50 వేల కోట్లు బకాయిలు చేస్తే కూటమి ప్రభుత్వం సంవత్సరం రెండు నెలల వ్యవది లో 2 లక్షల కోట్లు అప్పులు చేశారని కనీసం తనిచ్చిన సూపర్ సిక్స్ హామీలు ఏ ఒక్క పథకం సక్రమంగా అమలు చేయకుండానే ఇంత భారి మొత్తంలో అప్పు చేసుకో ఎవరికి న్యాయం చేశారన్నారు.వై ఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు 45 ఏళ్ళ నుండి 60 ఏళ్ళు ఉన్న మహిళకు ప్రతి ఏడాది 18750 ఇచ్చాడని, మహిళా సంఘాలకు 25000 కోట్ల రూపాయలను ఆసరా కార్యక్రమం ద్వారా ప్రతి మహిళా సభ్యురాలి ఖాతాలో జమచేశారన్నారు..ఈ కార్యక్రమంలో కదిరి మండల టౌన్ కన్వీనర్ బాబ్ జాన్, తనకల్లు మండల కన్వీనర్ అశోక్ వర్ధన్ రెడ్డి,ఆలయకమిటి మాజీ చైర్మన్ ఆనంద రెడ్డి,ఎంపిటిసి రమణారెడ్డి,మాజీ సర్పంచ్ లు నరసింహారెడ్డి,సీనియర్ నాయకులు పోరెడ్డి వెంకట రెడ్డి,మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ నాగభూషణ,మాజీ సింగల్ విండో డైరెక్టర్ అదిమూర్తి, తలమర్లవాండ్ల పల్లి గ్రామ కన్వీనర్ మంజునాథ నాయుడు,చిన్నపల్లోళ్లపల్లి బిసి మండల కన్వీనర్ హరి,ఉప్పార్ల పల్లి మాధవరెడ్డి,ఉప్పార్లపల్లి భావాఖాన్,సర్పంచ్ కృష్ణారెడ్డి,వైసీపీ పార్టీ రైతు సంఘ విభాగ సభ్యులు సూర్యశేఖర్ రెడ్డి,బందారుపల్లి శ్రీనివాసులు, లక్ష్మీపతి,వైసీపీ పార్టీ మండల యూత్ కన్వీనర్ మన్సూర్,ఎస్టీ సెల్ కాన్స్టెన్సీ కన్వీనర్ హైటెక్ రమణ.నల్లచెరువు మండల వైస్ ప్రెసిడెంట్ లు సోమిరెడ్డి,రఫీ,ఉప్పార్ల పల్లి షేక్షా వలి,గ్రామ కన్వీనర్ జేసిబి సూర్యశేఖర్ రెడ్డి,మండల సెక్రటరీ కృష్ణమూర్తి, ఎంపిటిసి నరసింహ రెడ్డి, వైసీపీ నాయకులు మరియు వైసీపీ పార్టీ కార్యకర్తలు, వైసీపీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేయండి



సిఐని కలిసిన ఎంఆర్‌పిఎస్ నాయకులు

యాడికి, ఆగస్టు 6 ప్రభాతవార్త

ఎస్‌సి ఆర్మీ రాష్ట్ర అధ్యక్షులు ఎం.కిషోర్ ఆదేశాల మేరకు యాడికి మండల నూతన కమిటీ బుధవారం యాడికి మండల తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డి, యాడికి మండలం సిఐ ఈరన్నను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ మండలంలోని ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారిని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందిస్తూ సమస్యలు మా దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరించే విధంగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాడికి మండల అధ్యక్షుడు నరేంద్ర, మండల ఉపాధ్యక్షులు రామాంజనేయులు, మండల యూత్ ప్రెసిడెంట్ శివాజీ, మండల అధికార ప్రతినిధి ప్రతాప్, సభ్యులు నాగేంద్ర. రామకృష్ణ. భరత్‌కుమార్. నరసింహా. సిద్దు, తదితరులు పాల్గొన్నారు.

## పాపంపేటలో మీ సమస్య మా బాధ్యతకు విశేష స్పందన



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, అగస్ట్ 06 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ మండలం ఏ. నారాయణపురం గ్రామపంచాయతీ పరిధిలోని పాపం పేటలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు మీ సమస్యమా బాధ్యత కార్యక్రమం టిడిపి నాయకులు బుధవారం గ్రేడ్1 పంచాయతీకార్యదర్శి ప్రవీణ్ బాబుతో కలసి నిర్వహించి ప్రజలను వారిసమస్యలను అడిగితెలుసుకుని నమోదు చేసుకుని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈసందర్భంగానాయకులు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ప్రజల వద్దకే వచ్చి వారి సమస్యలను తెలుసుకుని నమోదు చేసుకొని పరిష్కరించడం కోసమే రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మీ సమస్య మా బాధ్యత కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు,పింఛన్లు,ఇళ్లస్థలాలు అర్హులందరికీ అందించ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు వివిధ సమస్య లపై నాయకులకు అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమములో మండల కన్వీనర్ సూర్యనారాయణ, మాజీ జెడ్పిటిసి వేణుగోపాల్, మాజీ మండల కన్వీనర్ ,క్లస్టర్ ఇంచార్జ్ చల్లా జయకృష్ణ, టిడిపి నాయకులు కృష్ణ, హరి, రామాంజనేయులు, భాష,సచివాలయం సిబ్బంది మరియు గ్రామ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది బంగారు కుటుంబాలను పకడ్బందీగా ఎంపిక చేయాలి

అనంతపురం రూరల్,అగస్ట్ 06 ప్రభాతవార్త



సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్ మండలం కక్కల పల్లి, కక్కలపల్లి కాలనీ రుద్రంపేట పంచాయతీలో విధులు నిర్వహించే ప్రతి ఒక్క సచివాలయ సిబ్బంది పీ 4 సర్వేను పకడబందిగా నిర్వహించి బంగారు కుటుంబాలను ఎంపిక చేయాలని ఎంపీడీవో దివాకర్, కక్కలపల్లి క్లస్టర్ గ్రేట్ 1 పంచాయతీ కార్యదర్శి యు. హిదయాతుల్లా సచివాల య సిబ్బందికి తెలియజేశారు. గురువారం రుద్రంపేట పంచాయతీ పరిధిలోని సచివాలయం 1 లో ఎంపీడీవో దివాకర్, తక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి యు. హిదయాతుల్లా ఆధ్వర్యంలో కుక్కలపల్లి సచివాలయం, కక్కలపల్లి కాలనీ సచివాలయాలు, రుద్రంపేట లోని సచివాలయాలు మొత్తం ఎనిమిది సచివాలయలా సిబ్బందితో పీ 4 సర్వేపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాపంగా చేపడుతున్న పీ 4 సర్వేపై సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం వహించకుండా సకాలంలో పూర్తిచేసి ఆ సర్వేని పకడబందిగా నిర్వచించి గ్రామంలోని పేద, మధ్యతరగతికి చెందిన వారిని బంగారు కుటుంబాలకు ఎంపిక చేసే బాధ్యత మీపై ఉందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎనిమిది సచివాలయ సిబ్బంది పెద్దలు పాల్గొన్నారు.

## పీ 4 సర్వే పకడ్బందీగా నిర్వహించాలి



సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్,అగస్ట్ 06 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ మండలం ఏ. నారాయణ పురం, రాజీవ్ కాలనీ పంచాయతీలో విధులు నిర్వహించే ప్రతి ఒక్క సచివాలయ సిబ్బంది పీ 4 సర్వేను పకడబందిగా నిర్వహించి బంగారు కుటుంబాలను ఎంపిక చేయాలని ఎంపీడీవో దివాకర్,గ్రేట్ 1 పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ బాబు సచివాల య సిబ్బందికి తెలియజేశారు. గురువారం ఏ నారాయణపురం పంచాయతీ పరిధిలోని సచివాలయం 3 లో ఎంపీడీవో దివాకర్, గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ బాబు ఆధ్వర్యంలో నారాయణపురం పంచాయతీలోని ఐదు సచివాలయాలు, రాజు కాలనీ సచివాలయం 2 సిబ్బందితో పీ 4 సర్వేపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాపంగా చేపడుతున్న పీ 4 సర్వేపై సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం వహించకుండా సకాలంలో పూర్తిచేసి ఆ సర్వేని పకడబందిగా నిర్వచించి గ్రామంలోని పేద, మధ్యతరగతికి చెందిన వారిని బంగారు కుటుంబాలకు ఎంపిక చేసే బాధ్యత మీపై ఉందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరు సచివాలయ సిబ్బంది పెద్దలు పాల్గొన్నారు.

## ఇరువర్గాల వారికి కౌన్సిలింగ్



కౌన్సిలింగ్ ఇస్తున్న డిఎస్‌పి, సిఐ, ఎస్‌ఐలు

పుట్లూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త

మండలంలోని సంజీవపురం గ్రామానికి చెందిన ఇరువర్గాల వారిని బుధవారం పుట్లూరు పోలీసుస్టేషన్‌కు పిలిపించి అనంతపురం రూరల్ డిఎస్‌పి వెంకటేశులు కౌన్సిలింగ్ ఇచ్చారు. వారం రోజుల క్రితం గ్రామంలో ఇంటి వద్ద ఇరువర్గాల వారు గొడవపడ్డారు. ఈ గొడవకు సంబంధించి ఇరువర్గాల వారిని స్టేషన్‌కు పిలిపించి ముమ్మందు గొడవపడరాదని వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐ సత్యబాబు, యల్లనూరు ఎస్‌ఐ రామాంజనేయరెడ్డి పాల్గొన్నారు.

## సింగిల్‌విండో అధ్యక్షునిగా బాణా జయరామిరెడ్డి

తాడిపత్రిటౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త

తాడిపత్రి మండలం యర్రగుంటపల్లి సింగిల్‌విండో అధ్యక్షునిగా బాణా జయరామిరెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు బాణా జయరామిరెడ్డి యర్రగుంటపల్లి సింగిల్‌విండో అధ్యక్షునిగా నియమితులయ్యారు. ఇందులో భాగంగా ఆయన పదవీబాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా బాణా జయరామిరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిందుకు ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డిలకు ఆయన ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. రైతులకు అందుబాటులో వుంటూ వారి కోసం పనిచేస్తానని ఆయన తెలియచేశారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు.



బాణా జయరామిరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

06ATP27_06ATP27.qxd 06-08-2025 PM 10:38 Page 1



## కొత్త పాస్‌పుస్తకాలకు అన్నదాత సుఖీభవ జమ కాలేదు ఇలాంటి రైతులు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసుకోవాలి - ఏఓ నాగరాజు



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఓ

అగళి, ఆగస్టు 6 ప్రభాతవార్త

ఇటీవల ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుల ఖాతాల్లోకి మొదటి విడతగా రూ.7వేల జమా చేసింది. అన్నదాత సుఖీభవ డబ్బులు జమా కాని వారు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసుకోవచ్చని ఏఓ నాగరాజు తెలిపారు. అగళి, ఆర్‌జిపల్లిలో పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్హతఉన్న రైతులు అన్నదాత సుఖీభవలో లబ్ది పొందినట్లైతే పట్టాదారు పాస్‌పుస్తకాలు వచ్చినవారు, వారిపట్టాదారు పాసుపుస్తకం, 1బి, ఆదార్‌కార్డు, మొబైల్ నెంబర్ తీసుకుని రైతు సేవా కేంద్రాల్లో కొత్తగా గ్రీవెన్స్ చేసుకోవచ్చని ఏఓతెలిపారు. గ్రీవెన్స్ చేస్తే అన్నదాతసుఖీభవ జమా అవుతుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదే విధంగా పిఎం కిసాన్‌కు సంబంధించి అర్హత ఉండి రానట్లైతే రైతు సేవా కేంద్రం వద్దకు వెళ్లి సంప్రదించి కారణాలను తెలుసుకుని గ్రీవెన్స్‌కు ఫిర్యాదు చేసుకోవచ్చన్నారు. ఈకెవైసి పెండింగ్‌లో ఉన్నట్లైతే రైతే సేవా కేంద్రాల్లో పూర్తి చేసుకోవాలన్నారు. ఎన్‌పిసిఐ పెండింగ్‌లో ఉన్న రైతులు ఆయా బ్యాంకు అకౌంట్‌లలో ఉన్న బ్యాంకుల్లో లింక్ చేసుకోవాలని, అదే విధంగా పోస్టాఫీసుల్లో అకౌంట్లను ఓపెన్ చేసుకోవాలన్నారు.

## వైసిపి నుంచి టిడిపి లోకి పలువురి చేరిక



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న గుండుమల

అగళి, ఆగస్టు 6 ప్రభాతవార్త

మండల పరిధి లోని ఆర్‌జి హళ్లి గ్రామానికి చెందిన నాగరాజు వైఎస్ఆర్‌సిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ముఖ్యంగా చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరినట్లు తెలిపారు. వీరి వెంట సర్పంచు రంగయ్య, శివన్న తదితరులు ఉన్నారు.

## మ్యాండలంలో మాజీ ఎమ్మెల్సీ కుటుంబాల పరామర్శ

అమరాపురం ఆగస్ట్ 6 ప్రభాతవార్త



పరామర్శిస్తున్న దృశ్యం

అమరాపురం మండలంలో ఎర్రగుంటపల్లి గ్రామం నందు మాజీ ఎంపీటీసీ రాజు మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు నిద్రగట్ట అలుగుండే గౌడ్ లను బుధవారం మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పే స్వామి పరామర్శించారు. టిడిపి టిడిపి మండల కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు మరియు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు సర్పంచ్ లోకేష్ మాజీ సర్పంచ్ హనుమంతరా యా సన్న రంగప్ప మరియు హేమావతి పంచాయితీ సీనియర్ నాయకులు కుమారస్వామి పంచాయితీ టిడిపి అధ్యక్షుడు తిప్పజ్జ మండల క్లస్టర్ కన్వీనర్ కృష్ణమూర్తి ఎంపీటీసీ ఓంకార్ స్వామి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఇటీవల ద్విచక్ర వాహన రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైన వార్త దినపత్రిక రిపోర్టర్ శివాచారి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పరామర్శించారు. ప్రమాదం జరిగిన విషయంపై ఆరా తీశారు. తలకు హెల్మెట్ ధరించడం ద్వారా భారీ ప్రమాదం తప్పిందని విధిగా ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, దీని ద్వారా మీతో పాటు మీ కుటుంబాలు కూడా క్షేమంగా ఉంటారని మాజీ ఎమ్మెల్సీ టిడిపి శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమం నందు టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, క్లస్టర్ మండల కన్వీనర్ నవీన్ కుమార్, సీనియర్ టిడిపి నాయకులు నాగోనపల్లి మంజునాథ్, డీలర్ నాగరాజు, శ్రీనివాస్, రఘు, మల్లికార్జున, డీలర్ రమేష్, పంచాయతీ కన్వీనర్ నాగరాజ్, ఉప్పార్లపల్లి శివకుమార్, డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతు, బిజెపి నాయకుడు సిహెచ్ హనుమంతరాయప్ప , మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు విరుపాక్ష, చంద్రశేఖర్ గుప్త, యూనిట్ ఇన్చార్జిలు రామాంజనేయులు, మాజీ ఎంపీటీసీ లింగరాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చెన్నప్ప, మాజీ సర్పంచ్ సేకనప్ప, సిద్దేష్, ఉపాధి హామీ టెక్నికల్ ఈరన్న, వెంకటప్ప,ఫీల్డ్ అసిస్టెంట్లు చంద్రశేఖర్, ప్రదీప్ రెడ్డి, మంజు, గౌడ రంగప్ప, నాగరాజు, ఎర్రగుంటప్ప తదితరులు పాల్గొన్నారు.

## దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం



మృతుని కుటుంబ సభ్యులకు నగదును అందజేస్తున్న వాల్మీకి సేవా కమితి సభ్యులు

వజ్రకరూరు ఆగస్టు 6 ప్రభాతవార్త

మండలంలోని చాయపురం గ్రామంలో వాల్మీకి సేవా కమిటీ సభ్యులు మృతిని కుటుంబ సభ్యులకు దహన సంస్కారాల నిమిత్తం ఐదువేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. మంగళవారం మధ్యాహ్నం అనారోగ్య కారణాలతో మృతుడు చేగలగురికి చెన్నప్ప (65) మృతి చెందాడు. బుధవారం దహనసంస్కారాలు నిర్వహించారు. వాల్మీకి సామాజిక వర్గంలో మృతి చెందిన వారి కుటుంబాలను ఆదుకోవడం కోసం తమవంతుగా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వారు తెలిపారు. నగదు అందజేసిన వారిలోఅనంతపురం వాల్మీకి సేవ కమిటీజిల్లా కార్యదర్శి తిరుమలేష్, ఉరవకొండ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మధు, గ్రామ అధ్యక్షులు రామకృష్ణ, రాము, ఈరన్న, సుధాకర్, వన్నూరుస్వామి, రాజశేఖర్, ఆదినారాయణ, ఈరన్న, కదిరప్ప తదితరులు ఉన్నారు.

# సీపీఐ సీనియర్ నాయకులు ఎస్.శివన్న కన్నుమూత

- అనారోగ్యంతో బాధపడుతూ స్వగృహంలో తుదిశ్వాస విడిచిన కామ్రేడ్
- నేడు ఉరవకొండ పట్టణంలోనే జరుగనున్న ఎస్.శివన్న అంత్యక్రియలు





సీపీఐ సీనియర్ నాయకులు ఎస్.శివన్న (ఫైల్‌ఫోటో), ఎస్.శివన్న భౌతికకాయంవద్ద నివాళులర్పిస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ తదితరులు

ఉరవకొండ, ఆగస్టు 6 ప్రభాతవార్త

భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) సీనియర్ నాయకులు కామ్రేడ్ ఎస్.శివన్న (73) కన్నుమూశారు. గత కొంత కాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన బుధవారం మధ్యాన్నం 2.30 గంటల సమయంలో ఉరవకొండ పట్టణంలోని తన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. చాలా కాలంగా మధుమేహ వ్యాధితో బాధపడుతున్న ఆయనకు కుడి కాలి పాదాన్ని దాదాపు ఏడాది క్రితం తొలగించారు. ఆ తరువాత కొలుకోగా గడిచిన కొంత కాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారని సమాచారం. ఈక్రమంలో బెంగళూరులో చికిత్స పొందుతుండగా 3 రోజుల క్రితమే ఆసుపత్రి నుంచి డిస్చార్ అయి ఇంటికి వచ్చినట్లు కుటుంబ సభ్యుల ద్వారా తెలిసింది. కామ్రేడ్ ఎస్.శివన్నకు భార్య సుమిత్రమ్మ, ముగ్గురు కుమార్తెలు నాగవేణి, భారతి, లీలావతి, కుమారుడు పురుషోత్తం ఉన్నారు. ఆయన అ ంత్యక్రియలు గురువారం ఉదయం ఉరవకొండ పట్టణంలో జరుగనున్నాయి.

**పోరాటాల యోధుడు ఎస్.శివన్న:**

ఎస్.శివన్న స్వగ్రామం వజ్రకరూరు మండలం చిన్నహోతూరు కాగా ఆయన పెద్దగా చదువుకోలేపోయినా యుక్త వయసు నుండే కమ్యూనిస్టు పార్టీకు ఆకర్షితులై ఏఐవైఎఫ్ ఆపై సీపీఐ పార్టీలో చేరి ఎన్నో ఉద్యమాల్లో సీనియర్ నాయకులు రాకెట్ల నారాయణరెడ్డి, ఛాయాపురం రంగన్న, కోటిరెడ్డి తదితరుల నాయకత్వంలో వారితో కలిసి చురుగ్గా పాల్గొన్నారు. సీపీఐ పార్టీ ఉరవకొండ తాలుకా కార్యదర్శిగా సుదీర్ఘ కాలం పనిచేసి రైతులు, దళిత, గిరిజనులు, పేదల సమస్యలపై ఏన్నో పోరాటాలు నిర్వహించి అందరి మన్ననలు పొందుతూ ఉరవకొండలోనే స్థిరపడ్డారు. ఏపీ రైతు సంఘం రాష్ట్ర నాయకుడిగా విశిష్ట సేవలందరించారు. ఏ రాజకీయ పార్టీకు కూడా సొంత కార్యాలయ భవనాలు లేని రోజుల్లోనే సీపీఐ పార్టీ కార్యాలయంను (ఐదుకల్లు సదాశివన్ భవన్) ఉరవకొండలో నిర్మించడంలో కీలకపాత్ర పోషించారు. ఆయన ఎందరినో ఉద్యమాల బాట పట్టించి పదుల సంఖ్యలో శిష్యులను తయారు చేశారు. నేడు వారు ఉభయ కమ్యూనిస్టు పార్టీలతోపాటు వివిధ పార్టీల్లో నాయకులుగా కొనసాగుతున్నారు. ఎస్.శివన్న మరణంపట్ల కమ్యూనిస్టు పార్టీలతోపాటు టీడీపీ, వైసీపీ, కాంగ్రెస్ తదితర పార్టీల నాయకులు ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

**శివన్న మరణం పార్టీకు తీరని లోటు:**

కామ్రేడ్ ఎస్.శివన్న మరణం సీపీఐ పార్టీకు, ఆయన కుటుంబానికి తీరనిలోటని సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి సి.జాఫర్, సహాయ కార్యదర్శి నారాయణస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లికార్జున, కేశవరెడ్డి తదితరులు అన్నారు. శివన్న మరణవార్త తెలియగానే వారు ఉరవకొండకు చేరుకొని శివన్న భౌతికకాయంపై పార్టీ జండా కప్పి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉరవకొండ నియోజకవర్గంలో పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలు, రైతాంగ సమస్య పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహించారని కొనియాడారు. శివన్నకు నివాళులర్పించిన వారిలో సీపీఐ ఉరవకొండ నియోజకవర్గ కార్యదర్శి మల్లికార్జున, సీనియర్ నాయకులు చెన్నరాయుడు, శ్రీధర్, గెన్నే మల్లేసి, పురిడి తిప్పయ్య, వన్నూరమ్మ, సుల్తాన్, అనుబంధ సంఘాల నాయకులు ఉన్నారు.

## ఆర్టీసీ బస్సు సౌకర్యం కోసం రోడ్డెక్కిన విద్యార్థులు..!

- చిన్నముష్టూరులోని మోడల్ స్కూల్‌కు ఒకే బస్సు నడుపుతుండటంపై ఆగ్రహం - గంటపాటు వాహన రాకపోకలను అడ్డుకున్న దాదాపు 200 మంది విద్యార్థులు



ఆర్టీసీ బస్టాండ్ ముందు ప్రధాన రోడ్డుపై బైటాయించి రాస్తారోకో నిర్వహిస్తున్న ప్రభుత్వ ఆదర్శ పాఠశాల విద్యార్థులు

ఉరవకొండ, ఆగస్టు 6 ప్రభాతవార్త



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్ఐ జనార్ధననాయుడు

ఆర్టీసీ బస్సు సౌకర్యం కోసం చిన్నముష్టూరులోగల ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో చదువుతున్న దాదాపు 200 మంది విద్యార్థులు బుధవారం ఉదయం ఉరవకొండ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ముందు ప్రధాన రోడ్డుపై బైటాయించి రాస్తారోకో నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ నుంచే కాకుండా బయట నుంచి వచ్చే వాహనాల రాకపోకలను అడ్డుకొని విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మోడల్ స్కూల్‌కు బస్సులు నడపాలని నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరం మోదలై పాఠశాల పునః ప్రారంభమైనప్పటి నుండి ఆర్టీసీ అధికారులు రెండు బస్సుల స్థానంలో ఉదయం పూట కేవలం ఒకే బస్సును మాత్రమే నడుపుతున్నారని దీంతో తాము చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. ఒకేబస్సులో దాదాపు 150 మందికిపైగా విద్యార్థినీ విద్యార్థులందరూ కలిసి రోడ్డు సౌకర్యం కూడా లేని పాఠశాలకు బండి రస్తాగుండా రాకపోకలు సాగించాల్సి వస్తోందని వాపోయారు. ఇంతకు మునుపు ఉదయం సమయంలో రెండు బస్సులు నడిపేవారని ఇటీవలి కాలంలో ఆర్టీసీ అధికారులు ఒక బస్సును రద్దుచేసి ఒకే బస్సును నడుపుతుండటంతో అష్టకష్టాలు పడుతున్నామని సమస్యను అనేకమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడంతోనే రోడ్డెక్కాల్సి వచ్చిందని వివరించారు. ఆదర్శ పాఠశాలకు ఉదయం, సాయంత్రం సమయాల్లో కనీసం రెండు బస్సులను నడపాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు ప్రధాన రోడ్డును దిగ్బంధించడంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోవడంతో ఎస్ఐ పి.జనార్ధననాయుడు సిబ్బంది అక్కడికి చేరుకొని విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యను తెలుసుకొని ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈక్రమంలో ఆర్టీసీ అధికారులు అక్కడికి చేరుకొని విద్యార్థులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.

## ప్రతి పంటను పరిశీలించిన మాజీ ఎమ్మెల్సీ

అమరాపురం ఆగస్టు 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని హేమావతి గ్రామంలో క్రాస్ పత్తిపంట సాగు చేస్తున్న రైతులు పరమేశ్వరప్ప, కృష్ణమూర్తి పొలాల్లో ఉన్న ప్రత్తిని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పత్తి పంట ఎకరాకు ఎన్ని క్వింటాళ్ల పత్తి విత్తనాలు మరియు పత్తి దిగబడి వస్తుంది, ఎకరా సాగుకు ఎంత ఖర్చు వస్తుంది, అనేదానిపై రైతులతో మాజీ ఎమ్మెల్సీ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు కృష్ణమూర్తి కుమార్ స్వామి రామచంద్రప్ప తదితరులు మాట్లాడుతూ ఎకరా ప్రతి సాగులో ఆరు క్వింటాల నుంచి 8 క్వింటాల వరకు దిగుబడి వస్తుందని తెలిపారు. 15రోజులకుఒకసారి మందులను పిచికారీ చేయాలని , రసాయన ఎరువులు వాడాలని ఆ రైతు పరమేశ్వరప్ప వివరించాడు. పత్తి విత్తనాలు క్వింటాలు ధర 45 వేల రూపాయలని రైతు పరమేశ్వరప్ప తెలిపాడు. పత్తి కింటాలు 15వేల రూపాయలని తెలియజేశాడు. గత రెండు సంవత్సరాలు పత్తి విత్తనాలు క్వింటాల్ 50వేల రూపాయలని ఆరో తెలియజేశారు. గత సంవత్సరంలో దినసరికూలీ 300రూపాయలు ఉండేదని, నేటి సంవత్సరం 500రూపాయలని, వారు తెలియజేశారు. రైతులు ఏపంటలు సాగు చేస్తున్న నష్టాలేతప్ప ఆదాయంలేదని తెలిపారు. ప్రభుత్వం స్పందించి ఉపాధి హామీ పథకానికి పత్తి పంటను అనుసంధానం చేయాలని టిఎన్టియుసి తాలూకా ఉపాధ్యక్షులు రామచంద్రప్ప క్లస్టర్ కన్వీనర్ కృష్ణమూర్తి పంచాయతీ కన్వీనర్ తిప్పజ్జ మాజీ సర్పంచ్ కుమారస్వామి సింగల్ విండో డైరెక్టర్ దాదా పీర్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రవికుమార్ మాజీ ఎంపిటిసి శివకుమార్ ప్రధాన కార్యదర్శి నాగరాజ్ సిసెల్ అధ్యక్షుడు బిటి చెన్నప్ప మాజీ సర్పంచ్ హనుమంతరాయప్ప పంచాయతీ కన్వీనర్ నాగరాజ్ మట్టె తిమ్మన్న తదితరులు పాల్గొన్నారు.



పత్తిని పరిశీలిస్తున్న దృశ్యం

## ఆర్డీటీ సంస్థకు ఎఫ్‌సిఆర్ఎ ను పునరుద్ధరించండి

గుడిబండ ఆగస్టు 06 ప్రభాతవార్త



డిప్యూటీ తహశీల్దారుకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ఆర్డీటీ సంస్థకు ఎఫ్సిఆర్ఎ ను పునరుద్ధరించాలని కోరుతూ మండల కేంద్రంలో మండలంలోని ఆర్డీటి లబ్దిదారులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా ఆర్డీటి సంస్థ ద్వారా వేలాది కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాయని, పేద ప్రజలకు విశేష సేవలు అందించిన ఆర్డీటి సంస్థకు ఎఫ్సిఆర్ఎను రద్దు చేయడం వలన చాలా మంది పేద ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని కావున ప్రభుత్వం స్పందించి త్వరితగతిన ఆర్డీటి సంస్థ కు ఎఫ్సిఆర్ఎ ను పునరుద్ధరించాలని కోరుతూ తహశీల్దారు కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దారు కళ్యాణ్ చక్రవర్తి కు వినతి పత్రం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సిపిఐ నాయకుడు శివన్న మృతి

వజ్రకరూరు ఆగస్టు 6 ప్రభాతవార్త

సిపిఐ పార్టీ నాయకుడు శివన్న బుధవారం మృతి చెందారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంభూపాల్ తీవ్ర దిగ్భ్రాంతినివ్యక్తం చేస్తూ సంతాపం తెలిపారు. చిన్ననాటి నుంచే కమ్యూనిస్టు భావజాలానికి ఆకర్షితుడై తుది శ్వాస వరకు ఆందులో కొనసాగాడు అన్నారు. శివన్న లేని లోటు ప్రజా ఉద్యమాలకు తీరనిది అని అన్నారు. తన అభిప్రాయాలను నిర్మోహమాటంగా చెప్పడంలో శివన్న ది ప్రత్యేక శైలి అని అన్నారు. అనారోగ్యం తో వున్నప్పటికీ ప్రజా ఉద్యమాల్లో పాల్గొనేవాడని, ఉభయ కమ్యూనిస్టు పార్టీలు అభివృద్ధి కావాలని నిత్యం అకాంక్షించే వారని అన్నారు.

## వేరువేరు ఘటనలో ఇద్దరు మృతి

నివాళులు అర్పించిన తెదేపా రాష్ట్ర కార్యదర్శి

గుడిబండ ఆగష్టు 06 ప్రభాతవార్త



నివాళులు అర్పిస్తున్న శ్రీనివాసమూర్తి

మండల పరిధిలోని హిరేతుర్పి గ్రామంలో విద్యుత్ షాక్ తో మృతి చెందిన తిమ్మన్న మృతదేహాన్ని పంచనామా నిమిత్తం మడకశిర ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి తిమ్మన్న మృతదేహానికి నివాళులు అర్పించారు. అలాగే మడకశిర మండల పరిధిలోని మణూరు గ్రామంలో పిడుగుపాటుకు గురై మృతి చెందిన రత్నమ్మకు నివాళులు అర్పించారు. తదనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

## రూపా నాయక్ తండాను రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేయండి

వజ్రకరూరు ఆగస్టు 6 ప్రభాతవార్త



అధికారులతో మాట్లాడుతున్న జాతీయబంజారా సంఘం నేత కేశవ నాయక్

రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేయాలని జాతీయ బంజారాసంఘం నేత కేశవ నాయక్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ సంక్షేమ అధికారి శ్రీనివాసరావును కోరారు. బుధవారం గ్రామంలో ఏర్పాటుచేసిన గ్రామ సభలో అభివృద్ధి చేపట్టాల్సిన పలుఅంశాలపై వినతి పత్రం అందించారు. సామాసంగ్ ఆలయం పరిసర ప్రాంతంలో కళ్యాణ మండపం నిర్మించాలని కోరారు. పక్క ఇల్లు నిర్మించాలన్నారు. ఆర్డిటి చెరువుల లో చేపల పెంపకం చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో దామోదర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి వెంకటేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## యాంటీ కరప్షన్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మౌలా

గుంతకల్లు, ఆగస్టు 6 ప్రభాతవార్త



మౌలాను అభినందిస్తున్న దృశ్యం

పిఐఎన్ఏ యాంటీ కరప్షన్ ఆర్గనైజేషన్ (ఆర్) నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పట్టణానికి చెందిన మౌలా ఎంపికైనట్లు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. నేషనల్ ఉమెన్స్ వింగ్స్ అధ్యక్షురాలు రజియా అధ్యక్షతన తనను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. తనను గుర్తించి నియామకానికి సహకరించిన యాజమాన్యానికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అవినీతి నిరోధకానికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. అనంతరం మౌలాను స్థానిక హజ్రత్ టిప్పుసుల్తాన్ ఇత్త హదుల్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే సిపిఐ ధ్యేయం

-రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్



జగదీష్ మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి, ఆగస్టు 6 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారం కోసం, వారి భవిష్యత్తు కోసం సిపిఐ పార్టీ నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు దేవరగుడి జగదీష్ పేర్కొన్నారు. గుత్తి పట్టణంలో బుధవారం సిపిఐ పార్టీ మహాసభలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు పట్టణంలో భారీ ర్యాలీ చేశారు. అనంతరం నిజామీ ఫంక్షన్ హాల్‌లో పార్టీ పట్టణ అధ్యక్షుడు రాజు అధ్యక్షతన జరిగిన బహిరంగ సమావేశంలో ఆయనతో పాటు నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి, సహాయ కార్యదర్శి రమేష్, తదితరులు మాట్లాడుతూ, విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఒప్పందం వలన ప్రజలపై రాబోయే సంవత్సరాల్లో లక్ష పదివేల కోట్ల రూపాయల పెను భారం పడుతుందని వారు ఆరోపించారు. అర్హులైన పేద ప్రజలకు ఇంటి స్థలాలు, పక్కా గృహాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గానికి కేటాయించిన 0.06 టిఎంసిల నీటిని అన్ని చెరువులకు అందించాలని డిమాండ్ చేశారు. త్వరలో క్షేత్రస్థాయిలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి రామదాసు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీ కార్యదర్శులుగా రామదాసు, రాజులను ఎన్నుకున్నారు.

## కారంచేడు అమరులకు ఘన నివాళులు



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గుత్తి, ఆగస్టు 6 ప్రభాతవార్త

1991లో చుండూరు కారంచేడులో దళితులపై విచక్షణ రహితంగా దాడికి పాల్పడి వారిని అమానుషంగా హత్య చేయడం దారుణమని ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు అంజనప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం వారికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి నాయకులు రామాంజనేయులు, కొండయ్య, కెవిపిఎస్ నాయకులు మల్లికార్జున, అగ్గిరాముడు, జనసేన నాయకులు విద్య, ఓబులేసు, అడవిరాముడు, రామాంజి, నీలం, ఆదినారాయణ, చిన్నపల్లాయి, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు మనోధైర్యంతో ముందుకెళ్లాలి

-మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి

గుంతకల్లు, ఆగస్టు 6 ప్రభాతవార్త



కుట్టుమిషన్ పంపిణీ చేస్తున్న గుమ్మనూరు నారాయణస్వామి

మహిళలు మనోధైర్యంతో ముందుకెళ్లాలని ఎమ్మెల్యే సోదరుడు, మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి అన్నారు. బుధవారం కసాపురం రోడ్డులోని విక్టరీ ఫౌండేషన్ కార్యాలయంలో ఆ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాజమాన్యం మహిళలకు ఉచిత శిక్షణ ఇచ్చి వారి జీవనోపాధికి తోడ్పాటు అందించడం అభినందనీయమన్నారు. కూటమి ప్రభుత్వం కూడా మహిళలకు పెద్దపీట వేస్తోందన్నారు. తల్లికి వందనం, దీపం-2 పథకం, ఉచిత బస్సు సౌకర్యం లాంటి పథకాలే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమాదేవి, డాక్టర్ సెల్ అధ్యక్షురాలు పత్తి హిమబిందు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలు ఆకస్మిక తనిఖీ

గుంతకల్లు, ఆగస్టు 6 ప్రభాతవార్త



ఎరువుల నిల్వలను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారిని లీనా వసుంధర

పట్టణంలోని ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయాధికారిని డి.లీనా వసుంధర బుధవారం డిప్యూటి తహశీల్దార్ సుబ్బలక్ష్మితో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అన్నదాత ఆగ్రో ఏజెన్సీస్, కాశీ విశ్వేశ్వర అగ్రో ట్రేడర్స్‌ల్లో డిఏపి, కాంప్లెక్స్ ఎరువుల నిల్వలను పరిశీలించారు. కాశీ విశ్వేశ్వర దుకాణంలో అనుమతులు లేని ఎరువులను విక్రయిస్తున్నట్లు గుర్తించారు. 24,206 రూపాయల విలువగల 4.095 టన్నుల యూరియాను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనుమతులు లేని, అధిక ధరలకు ఎరువులను విక్రయిస్తే చర్యలు తప్పవని డీలర్లు వై.లింగన్న, లోక్‌నాథ్‌లను హెచ్చరించారు. నాణ్యత కలిగిన ఎరువులతో పాటు, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలని వ్యవసాయాధికారిని ఆదేశించారు.

## పదవులు పొందిన కూటమి నేతలకు...జనసేన సన్మానం

-మండల కన్వీనర్ సంతోష్ ఆధ్వర్యంలో సన్మానం

గోరంట్ల, ఆగస్టు 6 ప్రభాతవార్త



ఎన్నికైన వారిని సన్మానిస్తున్న జనసేన నాయకులు

గోరంట్ల మండలం బూదిలి గ్రామం సింగిల్ విండో అధ్యక్షునిగా ఎన్నికైన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రామన్నపల్లి శంకర్‌రెడ్డి, జనసేన పార్టీ డైరెక్టర్‌గా నవీన్ కుమార్, తెలుగుదేశం పార్టీ కుల్లాయప్ప నియమితులయ్యారు. బుధవారం స్థానికసహకార సంఘం కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా గోరంట్ల మండల జనసేన నాయకులు ఆధ్వర్యంలో వారిని శాలువాలు, పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి సురేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటేష్, జిల్లా కార్యక్రమాల కమిటీ సభ్యుడు పాగుతోట వెంకటేష్, మండల అధ్యక్షులు సంతోష్‌కుమార్, గొల్ల అనిల్‌కుమార్‌యాదవ్, మండల నాయకులు నరేష్, రమేష్, శ్రీనివాసులు, గోవిందప్ప, గుంటుపల్లి నాగేష్, తిరుపాల్, కమ్మవారిపల్లి రెడ్డప్ప, సింగిరెడ్డిపల్లి రమేష్, వడిగేపల్లి శివ, గాజుల రమేష్, శ్రీనివాసులు, రమణ, తదితర నాయకులు పాల్గొన్నారు.

# నేడు మోపిడిలో సంజప్పతాత బ్రహ్మ రథోత్సవం

**-8న కొనసాగనున్న గడారు ఎత్తు పోటీలు**

ఉరవకొండ, ఆగస్టు 6 ప్రభాతవార్త



మండల పరిధిలోని మోపిడి గ్రామంలో వెలసిన సంజప్పతాత బ్రహ్మ రథోత్సవం స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం శ్రావణ శుద్ధ త్రయోదశి గురువారం సాయంత్రం జరుగనుంది. ఉదయం సుప్రభాతం మోదలు గణపతి, నవగ్రహ పూజలు, కలశస్థాపన అనంతరం సంజప్పతాత విగ్రహానికి పంచామృతాభిషేకం, శాంతి హోమాలు, ఉదయం 10.30 గంటలకు మడుగు తేరు జరుగనుండగా మధ్యాన్నం నుండి అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 5 గంటలకు బ్రహ్మరథోత్సవం నిర్వహించనున్నారు. ఇందుకోసం ఆలయానికి రంగులు వేయించి సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. 8వ తేదీన గడారు ఎత్తు పోటీలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

# రైతు మిత్ర గ్రూపులకు డ్రోన్ పథకం వర్తింపు

**- నెరమెట్ల పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఏవో**

ఉరవకొండ, ఆగస్టు 6 ప్రభాతవార్త



నెరమెట్ల గ్రామంలో మొక్కజొన్న పంట పొలాన్ని పరిశీలిస్తున్న ఏవో తదితరులు

ప్రభుత్వం అమలు చేస్తున్న డ్రోన్ పథకం అందుబాటులో ఉందని ఈ పథకం రైతు మిత్ర గ్రూపులకు వర్తింపజేయడం జరుగుతుందని మండల వ్యవసాయాధికారి బి.రామకృష్ణుడు తెలిపారు. మండల పరిధిలోని నెరమెట్లలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రోన్ పథకం యూనిట్ పూర్తి ధర 9.80 లక్షల రూపాయలుకాగా 7.80 లక్షలు రాయితీ పోనూ రైతులు 2 లక్షల రూపాయలు కట్టాల్సి ఉంటుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కౌలు రైతులు తప్పనిసరిగా వీఆర్వోలను సంప్రదించి సీసీఆర్సీ కార్డులు పొందాలని వారికి అక్టోబర్‌లో అన్నదాత సుఖీభవ పథకం కింద పెట్టుబడి సాయం అందించడం జరుగుతుందన్నారు. పంటల బీమా ప్రీమియం చెల్లించడానికి ఈనెల 14వ తేదీ వరకు గడువును పొడగించడం జరిగిందని తెలిపారు. మండలంలో ఇప్పటి వరకు 1,553 ఎకరాల్లో పంటల నమోదు చేయడం జరిగిందని రైతులు తప్పకుండా వారు సాగుచేసిన పంటలను నమోదు చేయించుకోవాలని సూచించారు.

# ఎంఎల్‌టీ, ఎంపీహెచ్‌డబ్ల్యూ కోర్సులు ప్రవేశ పెట్టాలి

**-తహశీల్దార్‌కు వినతిపత్రం అందించిన ఎస్ఎఫ్ఐ నాయకులు**

ఉరవకొండ, ఆగస్టు 6 ప్రభాతవార్త



ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ వరప్రసాద్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంఎల్‌టీ, ఎంపీహెచ్ డబ్ల్యూ ఒకేషనల్ కోర్సులు ప్రవేశ పెట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదరి్శ ఎస్.ఎం. హరూన్ రషీద్ కోరారు. బుధవారం ఆయన స్థానిక నాయకులతో కలిసి మండల తహశీల్దార్ కార్యాలయంలో ఈ మేరకు ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ వరప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎస్.ఎం.హరూన్ రషీద్ మాట్లాడుతూ ఆయా కోర్సులు ఇక్కడ అందుబాటులో లేకపోవడంతో నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన విద్యార్థులు అనంతపురం, గుంతకల్లులో చదవుకోవాల్సి వస్తోందన్నారు. జూనియర్ కళాశాలకు పీడీలను నియమించి విద్యార్థులకు క్రీడల్లో శిక్షణ ఇవ్వాలని కోరారు. డొక్కా సీతమ్మ మధ్యాన్న భోజన పథకం కింద విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సమస్యలపై ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రాజేష్, ఉపాధ్యక్షులు సిద్దార్థ, పవన్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాలకు శివన్న లేనిలోటు పూడ్చలేనిది

**-సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్**

ఉరవకొండ, ఆగస్టు 6 ప్రభాతవార్త

ప్రజా ఉద్యమాలకు సీపీఐ సీనియర్ నాయకులు శివన్న లేనిలోటు పూడ్చలేనిదని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ సంతాపం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. వి.రాంభూపాల్ మాట్లాడుతూ ఉరవకొండ ప్రాంతంలో సుదీర్ఘ కాలం సీపీఐ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు నిర్వహించిన హోతూరు శివన్న చిన్ననాడే కమ్యూనిస్టు భావజాలానికి అకర్షించబడి తన తుది శ్వాస వరకు అందులో కొనసాగారని కొనియాడారు. తన అభిప్రాయాన్ని నిర్మొహమాటంగా చెప్పడంలో శివన్నది ప్రత్యేక శైలి అని ఆయన అనారోగ్యం బారిన పడినప్పటికీ ప్రజా ఉద్యమాల్లో పాల్గొనేవారన్నారు. ఉభయ కమ్యూనిస్టు పార్టీలు అభివృద్ధి కావాలని నిత్యం కాంక్షించేవారని అన్నారు.

# అన్నదాత సుఖీభవ అందని రైతుల కోసం...నేడు గోరంట్లలో స్పెషల్ గ్రీవెన్స్

**-టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, వ్యవసాయాధికారి శంకర్‌నాయక్**

గోరంట్ల, ఆగస్టు 6 ప్రభాతవార్త



మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి (ఫైల్‌ఫోటో)

రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ నగదు పడని రైతులు ఎవరైనా వుంటే వారికోసం ప్రత్యేకంగా గ్రీవెన్స్ ఏర్పాటు చేస్తున్నామని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, మండల వ్యవసాయాధికారి శంకర్‌నాయక్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో గురువారం ఉదయం 11 గంటలకు ఎంపిడిఓ, తహశీల్దార్, అగ్రికల్చర్ అధికారుల నేతృతంలో ఈ స్పెషల్ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని పథకం అందని రైతులు తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సాంకేతిక కారణాలవల్ల అన్నదాత సుఖీభవ సాయం అందని రైతులు వారి యొక్క ఆధార్‌కార్డు, భూమి పాసుపుస్తకాన్ని గ్రీవెన్స్‌కు తీసుకురావాలని వారు కోరారు.

# అంగన్‌వాడి కేంద్రాలకు ఆట వస్తువులు, బట్టలు వితరణ

గుంతకల్లు, ఆగస్టు 6 ప్రభాతవార్త



ఆట వస్తువులు పంపిణీ చేస్తున్న దృశ్యం

పట్టణంలోని కొత్తకోట మస్తాన్ పేట, బెంచి కొట్టాలలోని అంగన్ వాడి కేంద్రాలకు ఆ నలుగురు సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం ఆట వస్తువులు, బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి వన్‌టౌన్ సిఐ బి.మనోహర్, సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంజుల వెంకటేష్‌లు హాజరై మాట్లాడారు. పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకొని పిల్లలకు మంచి విద్యను అందించాలని సూచించారు. జీవితంలో ఆటలు ఒక భాగమని, క్రీడా వస్తువులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తల్లిదండ్రులు పిల్లలను నేర ప్రవృత్తి వైపు వెళ్లకుండా మంచి మార్గంలో ప్రోత్సహించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి సూపర్‌వైజర్ పద్మావతి, సుహాసిని, శ్రీదేవి, నాగమణి, సమితి సభ్యులు చక్రపాణి, పురుషోత్తం, అశోక్‌లు పాల్గొన్నారు.

# చేనేత దినోత్సవ వేడుకలకు ఆరోగ్య శాఖమంత్రి రాక..




ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు నాయకులు

ధర్మవరం రూరల్ ఆగస్టు 06 ప్రభాతవార్త

ధర్మవరం పట్టణంలోని కదిరి గేట్ వద్ద ఉన్న నేతన్న విగ్రహం సమీపంలో జాతీయ చేనేత దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీ.ఎస్. చేతన్ లు కార్యక్రమానికి హాజరు అవుతున్నట్లు ఆర్డీఓ మహేష్, తహసిల్దార్ సురేష్ సమీక్షిస్తూ, తగిన ఏర్పాట్లు పర్యవేక్షించారు. చేనేత రంగాన్ని ప్రోత్సహించేందుకు కేంద్రం మరియు రాష్ట్రం కట్టుబడి ఉన్నాయని, నేతన్నల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలులో ఉన్నాయని హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ వేడుకలు చేనేతను గౌరవించాలనే సంకల్పంతో, ప్రజల్లో చేనేత ప్రాముఖ్యతను మరింత విస్తరించాలన్న దృక్పథంతో నిర్వహించబడుతున్నాయని తెలిపారు. ధర్మవరం చేనేతకు గల ప్రఖ్యాతిని ప్రతిబింబించే ఈ కార్యక్రమంలో స్థానిక నేతన్నలు, చేనేత కార్మికులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొననున్నారని హరీష్ బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, తాసిల్దార్ సురేష్, మున్సిపల్ సిబ్బంది, పట్టణ అధ్యక్షులు చంద్ర, బిజెపి నాయకులు పోతుకుంట రాజు, సోమ్లా నాయక్, గంగాధర, చిన్న లింగమయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమ సేవా కేంద్రం ప్రారంభం..



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నియోజవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు

ధర్మవరం రూరల్ ఆగస్టు 06 ప్రభాతవార్త

ధర్మవరం పట్టణంలో సంక్షేమ దివ్యాంగ సేవా కేంద్రాన్ని మంత్రికి వ్యక్తిగత సహాయకులు నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ప్రార్రభించారు. ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై హరీష్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి సేవా కేంద్రాలు దివ్యాంగుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో, వారి జీవితాల్లో స్వావలంబన కోసం ఓ గొప్ప మార్గాన్ని అందిస్తున్నాయి. మానవీయతకు నిలువెత్తు నిదర్శనంగా, కేంద్ర ప్రభుత్వం సబ్కా సాథ్ – సబ్కా వికాస్ – సబ్కా విశ్వాస్ – సబ్కా ప్రయాస్ నినాదానికి అనుగుణంగా ఈ కేంద్రం దివ్యాంగుల సేవలో కొనసాగుతుంది. మనం అందరూ కలిసికట్టుగా అభివృద్ధి చెందాలంటే, అందరికీ సమాన అవకాశాలు, అవసరమైన సౌకర్యాలు కల్పించాలి. ఇదే ఉద్దేశంతో ఈ కేంద్రం ప్రారంభించాం అని తెలిపారు. అలాగే ఈ కేంద్రం ద్వారా అందించబడే ప్రధాన సేవలు శారీరక, మానసిక, శ్రవణ, దృష్టి లోపాలు ఉన్న దివ్యాంగులకు యు డి ఐ డి కార్డుల నమోదు మరియు గుర్తింపు సేవలు, సహాయ ఉపకరణాల పంపిణీ – వీల్ చైర్లు, ట్రై సైకిళ్లు, వాకింగ్ స్టిక్స్, మొదలైనవి, టెట్ డీఎస్సీ యుపిఎస్సి , ఏపీపీఎస్సీ వంటి ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఉచితంగా శిక్షణా కార్యక్రమాలు అవసరమైన దివ్యాంగులకు హాస్టల్ వసతి అందుబాటులో ఉండటం. ఈ సేవలు మన దివ్యాంగ సోదరులకు వారి జీవితాన్ని మరింత సులభతరం చేయడమే కాకుండా, వారిలో ఉన్న సామర్థ్యాన్ని వెలికి తీసేందుకు తోడ్పడతాయని హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ జిల్లా సహ కార్యవహ్ శరత్ జీ, సక్షమ్ జిల్లా కన్వీనర్ పవన్ కుమార్, డాక్టర్ సుబ్బారావు, హిందూపురం సక్షమ్ కేంద్ర ప్రతినిధి శైలేంద్ర, సుధాకర్, లలిత తదితరులు పాల్గొన్నారు.

# తాడిమర్రిలో వైసీపీకి షాక్

**వైసీపీ నుండి టిడిపిలోకి భారీగా చేరికలు**



వైసీపీ నుండి టిడిపిలోకి చేరిన నాయకులు కార్యకర్తలు

తాడిమర్రి ఆగస్టు 6 (ప్రభాతవార్త)

మండల కేంద్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన బండారు నరేంద్ర, పన్నూరు నాగభూషణం, హరిజన నరసింహుడు, తలారి నారాయణస్వామి తోపాటు పలు కుటుంబాలు బుధవారం ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్ పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతపురం క్యాంపు కార్యాలయంలో పరిటాల శ్రీరామ్ పార్టీలో చేరిన వైసీపీ నాయకులకు టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలోకి చేరిన ప్రతి ఒక్కరికి పార్టీలో తగిన గుర్తింపు ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. వైసీపీ నాయకులను తెలుగుదేశం పార్టీ వైపు మొగ్గు చూపేలా కృషిచేసిన ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి పకీరిగాళ్ల గణేష్ ను ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ప్రత్యేకంగా అభినందించారు.

# అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

బుక్కపట్నం, ఆగస్టు 06, ప్రభాతవార్త

మండల కేంద్రమైన బుక్కపట్నంలోని శ్రీ సత్యసాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు కంప్యూటర్ అప్లికేషన్, మ్యాథమెటిక్స్ (నాన్ శాంక్షన్ పోస్ట్) సబ్జెక్టులు బోధించుటకు అతిథి అధ్యాపకుల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ హుస్సేన్ తెలియజేశారు. ఆ సబ్జెక్టులకు సంబంధించి పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో 55 శాతం మార్కులతో ఉత్తీనులై ఉండాలనీ , సెట్ నెట్ పి.హెచ్.డి. ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆగస్టు 12వ తేదీ ఉదయం 11 గంటలకు ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి ఉన్నవారు ఇంటర్వ్యూకి ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో హాజరు కావాలని ప్రిన్సిపల్ తెలియజేశారు. ఆగస్టు 11వ తేదీ సాయంత్రం 5 గంటల లోపల దరఖాస్తులను కళాశాల ఆఫీసు నందు అందజేయాల్సి ఉంటుందని మరిన్ని వివరాలకు ఫోన్ 9160044786 9618853847 నంబర్లకు సంప్రదించాలన్నారు.

# వాతావరణ పరిస్థితుల పట్ల అప్రమత్తంగా ఉండండి తహసిల్దార్ లక్ష్మీనరసింహం

అమరాపురం ఆగస్టు 6 ప్రభాతవార్త



మండల తహసీల్దార్

మండలంలోని రైతులు వాతావరణ పరిస్థితుల కారణంగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాల పట్ల జాగ్రత్తగా ఉండాలని అమరాపురం తహసిల్దార్ లక్ష్మీనరసింహం కోరారు. ముఖ్యంగా ప్రజా జీవనమునకు పాడి పశువులకు, పంటలకు, ప్రకృతి సిద్ధమైన ప్రమాదాలు సంభవించవచ్చని భావించి పశువుల కాపరులు గొర్రెలు, మేకలు, కాపర్లు వ్యవసాయ పనులు చేయువారు చెట్లు వద్ద విద్యుత్ స్తంభాల వద్ద లేదా ఇతర ప్రమాదకర ప్రదేశాల వద్ద ఉండకూడదని సాయంత్రం వీలైనంత త్వరగా చేరుకోవాలని ఆయన కోరారు. వృద్ధులు గర్భవతులు బాలింతలు వంటి వారు పూరిల్లు మట్టి మిద్దె ఇళ్లలో ఉండరాదని సురక్షిత ప్రాంతాలలో ఉండవలసిందిగా తహసిల్దార్ కోరారు.

# తల్లి పాలే బిడ్డకు ఆరోగ్యకరం



మాట్లాడుతున్న సీడిపిఓ జయంతి.

పుట్టపర్తి రూరల్ ఆగస్టు 06 ప్రభవార్త:

తల్లిపాలే బిడ్డకు ఎంతో శ్రేయస్కారమని పుట్టపర్తి సిడిపిఓ జయంతి పేర్కొన్నారు. పుట్టపర్తి మండల పరిధిలోని పలు అంగన్వాడి కేంద్రాలలో బుధవారం తల్లిపాల వారోత్సవాల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా వెంగళంచెరువు ప్రాథమిక ఆరోగ్య కేందం లో సీడీపీఓ మాట్లాడుతూ... పిల్లలకు తల్లిపాలే శ్రీరామరక్ష అని,పుట్టిన వెంటనే బిడ్డకు తల్లిపాలు అందించాలని, 6 నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, 6 నెలల తర్వాత అనుబంధ పోషకాహారం ఇస్తూ తల్లిపాలు కనీసం రెండు సంవత్సరాల వరకు ఇవ్వాలని తెలిపారు. తల్లిపాలు తాగిన పిల్లలలో తెలివితేటలు ఎక్కువగా ఉంటాయని,తల్లి పాలు బిడ్డకు ఇవ్వడం వాళ్ళ తల్లికి రొమ్ము కాన్సర్ రాకుండా ఉంటుందని తెలిపారు. గర్భవతులు, బాలింతలు పౌష్టికహారం తీసుకోవాలి, ప్రశాంత మైన వాతావరణం లో జీవించాలని అని తెలిపారు. తల్లి పాల వల్ల బిడ్డకు మానసిక, శారీరక ఆరోగ్యం బాగుంటుంది అని తెలిపినారు. వైద్యధికారి నివేదిత మాట్లాడుతూ తల్లి బిడ్డ కి పాలు పట్టడం వలన తల్లికి రొమ్ము కాన్సర్ రాద ని, గర్భసంచి సాధారణ స్థితి కి వస్తుందని, రక్తస్రావం తొందరగా ఆగిపోతుందని, తల్లి కి బిడ్డకు అనుబంధం పెరుగుతుందనీ,మానసికంగా తల్లీబిడ్డ ప్రశాంతం గా ఉంటారని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ప్రతి నెల 0 నుండి 6 సంవత్సరాల పిల్లలందరికి ఖచ్చితమైన బరువులు, ఎత్తులు తీసి పిల్లలో వున్న పౌష్టికాహార లోపాన్ని గుర్తించాలని, తల్లులలకు కౌన్సిల్లింగ్ ఇచ్చి పిల్లలలో వున్న పౌష్టికాహారలోపాన్ని తగ్గించాలని తెలిపారు.ఈ సమావేశంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ సుజాత, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ లక్ష్మి, సిహెచ్ఓ పార్వతమ్మ,, ఏఎన్ఎం సుభాషిణి అంగన్వాడీ కార్యకర్తలు వనజ, మాలతీ, జరీనా, కల్పన తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల ఆహ్వాన పత్రికలు ఆవిష్కరించిన ఎస్ఐ సత్య నారాయణ




ఎస్ఐ సత్య నారాయణకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

చెన్నేకొత్తపల్లి, ఆగస్టు, 06 ప్రభాతవార్త

త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక చెన్నేకొత్తపల్లి కమిటీ వారి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు, ఆహ్వాన పత్రికలు బుధవారం చెన్నేకొత్తపల్లి ఎస్సై సత్యనారాయణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా, శ్రీ కృష్ణాష్టమి వేడుకలు,చెన్నే కొత్తపల్లి యందు న్యామద్దల రోడ్ బస్ స్టాప్ దగ్గర ఆగస్టు 16 వ తేదీ నుండి 21 తేదీ వరకు 6 రోజులు జరుగునని, ఈ కార్యక్రమం నిర్వహించడానికి పోలీసు వారి అనుమతి కోరుతూ, గ్రంథాలను ఇచ్చి అనుమతి కోరడం జరిగిందన్నారు. కార్యక్రమంలో త్రైతసిద్ధాంతంప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక చేన్నే కొత్త పల్లి కమిటీ అధ్యక్షురాలు, సభ్యులు అనురాధ, చిట్టెమ్మ, క్రిష్టప్ప, కొల్లారెడ్డి, మోహన తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డిటి కోసం తరలివచ్చిన ప్రజలు

రామగిరి, ఆగస్టు 6 ప్రభాతవార్త

మండలంలోని అన్ని వర్గాల ప్రజలు ఆర్డిటి సంస్థ ఎఫ్‌సిఆర్ఏను రెన్యూవల్ చేయాలని కోరుతూ మండల కేంద్రమైన రామగిరిలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దారు కార్యాలయంలో బుధవారం వినతిపత్రం అందజేశారు. పదపద ఆర్డిటి కోసం అంటూ పిలుపునివ్వడంతో మండలంలోని అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రభుత్వం ఆర్డిటికి ఎఫ్‌సిఆర్ఏను వెంటనే మంజూరు చేసేలా కోరుతూ వినతిపత్రం అందజేశారు. పేదలకు ఆర్డిటి వరమని ఆర్డిటిని కాపాడాలని వారు కోరారు.



వినతి పత్రం అంద జేస్తున్న ప్రజలు

# గొడవలకు దూరంగా ఉండండి...!

ధర్మవరం రూరల్ ఆగస్టు 6 ప్రభాతవార్త



గ్రామసభ లో మాట్లాడుతున్న రూరల్ ఎస్ఐ శ్రీనివాసులు

ధర్మవరం మండల పరిధిలోని ధర్మపురి గ్రామంలో రూరల్ ఎస్ఐ శ్రీనివాసులు తన సిబ్బందితో కలిసి గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాసులు గ్రామ సభలో గ్రామ‌స్తులతో మాట్లాడుతూ గ్రామంలో గొడవలకు దూరంగా ఉండాలని, మహిళల పట్ల మర్యాదగా నడుచుకోవాలని, మద్యానికి బానిస కాకూడదని, పేకాటకు దూరంగా ఉండాలని, ఏదైనా సమస్య ఉంటే పోలీసులకు సమాచారం అందించి సమస్యలపరిష్కరించుకోవాలని రూరల్ ఎస్ఐ శ్రీనివాసులు గ్రామస్తులకు తెలిపారు.

# ఏమార్చి బంగారం మాయం చేసిన మోసగాళ్ళు



బాధితున్ని విచారిస్తున్న ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి

డి.హిరెహాళ్ ఆగస్టు 6 ప్రభాతవార్త

గుర్తుతెలియని మాయ మోసగాళ్లు ఏమార్చి బంగారం దోచుకెళ్లిన ఘటన బుధవారం డి.హిరెహాళ్ మండలం పాత హడగలి సమీపంలో చోటుచేసుకుంది. ఎస్ ఐ గురు ప్రసాద్ రెడ్డి అందించిన వివరాల మేరకు కర్ణాటక రాంపూర పట్టణానికి చెందిన ఆంజనేయులు ఎల్ఐసి ఏజెంట్ గా పనిచేస్తున్నారన్నారు. ఉదయం మోటార్ సైకిల్ పై రాంపుర నుండి రాయదుర్గంకు వెళుతుండగా, ముగ్గురు వ్యక్తులు మోటార్ సైకిల్ పై వచ్చి దొంగతనాలు జరుగుతున్నాయని, మీ వద్ద ఉన్న గోల్డ్ పేపర్లో దాచుకోండిని దుండగులు తెలిపినట్లు బాధితుడు చెప్పినట్లు ఎస్సై చెప్పారు. మోసగాళ్ల సూచన మేరకు బాధితుడు అందుకు అంగీకరించి మెడలోని బంగారుచైన్, రెండు ఉంగరాలు తీసి పేపర్లోచుట్టి మోటార్ సైకిల్ ముందు భాగంలో ట్యాంక్ కవర్ లో ఉంచుకోవడం జరిగిందని ఎస్సై చెప్పారు. బాధితుడు కొంత దూరం వెళ్లి గోల్డ్ చూసుకోగా, అందులో చిన్న చిన్న రాళ్లు ఉన్నట్లు గుర్తించి 3 తులాల బంగారం మోసపోయానని పోలీస్ స్టేషన్ కు వచ్చి పిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగిందని ఎస్ ఐ చెప్పారు.

# స్టాక్ పాయింట్ తనిఖీ చేసిన ఆర్డిఓ మహేష్..



గోడౌన్ తనిఖీ చేసుకున్న ఆర్డిఓ మహేష్

ధర్మవరం రూరల్ ఆగస్ట్ 6 ప్రభాతవార్త

పట్టణంలో మార్కెట్ యార్డ్ నందు గల నిత్యవసర సరుకులు పిడిఎస్ రైస్ గోడౌన్ ను ఆర్డీవో మహేష్ సిఎస్‌డిటి కేశవ నాయుడు బుధవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా గోడౌన్ లో నిలువ ఉన్న నిత్యావసర వస్తువులు బియ్యం, చెక్కెర, గోదాం నిర్వహణ, సరుకుల నిల్వ పరిస్థితులు, పరిశుభ్రత, తూకం యంత్రాల వాడకాన్ని మొదలైన వాటిని ఆర్డిఓ పరిశీలించారు.స్టాక్ రిజిస్టర్ మరియు ఇతర రికార్డులను పరిశీలించి, సరుకుల లభ్యత వాటి పంపిణీ వివరాలను క్రాస్ చెక్ చేశారు. ప్రజలకు నిత్యావసర సరుకులు సమయానికి, పారదర్శకంగా అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని విధులు పూర్తిగా నిబద్ధతతో నిర్వర్తించాలని పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని స్టాక్ పాయింట్ అధికారి కి సిబ్బందికి ఆర్డీవో మహేష్ హెచ్చరించారు

# కాలువ పనుల ప్రారంభించిన కూటమి నాయకులు

కాలువ పనులను ప్రారంభిస్తున్న కూటమి నాయకులు



బుక్కపట్నం, ఆగస్ట్ 06, ప్రభాతవార్త

బుక్కపట్నం చెరువు కాలువ పనులకు ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు కావడంతో బుధవారం కూటమి ప్రభుత్వం నాయకులు ఆధ్వర్యంలో సాగు నీటి సంఘం ఉపాధ్యక్షు దేవిశెట్టి సంజీవ రాయుడు జెసిబి ద్వారా పనులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుక్కపట్నం చెరువు కాలువ పనులకు నిధులు విడుదల అయినందున ఎలాంటి అక్రమాలకు పాల్పడకుండా పనులు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు కన్వీనర్ మలిరెడ్డి కార్యదర్శి గంగాధర నియోజకవర్గ జనసేన పార్టీ అధ్యక్షులు పత్తి చంద్రశేఖర్, మార్కెట్ యార్డ్ అధ్యక్షులు పూల శివప్రసాద్, సింగల్ విండో అధ్యక్షులు సింగంశెట్టి చిన్నకృష్ణ, జనసేన పట్టన అధ్యక్షుడు దాసరి శ్రీనివాసలు , టిడిపి పట్టణ అధ్యక్షులు కేశవ, మాజీ అధ్యక్షులు వెంకటరాముడుతో పాటు టిడిపి మరియు జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తల్లిపాలే చంటి బిడ్డకు అమృతం

కనేకల్లు ఆగస్టు 6 ప్రభాతవార్త



తల్లిపాల విశిష్టతను వివరిస్తున్న అంగన్వాడి అధికారులు

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మంగళవారం పట్టణంలోని ఒకటి మరియు రెండవ అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఈశ్వరమ్మ మహిళా పోలీస్ వరలక్ష్మి పాల్గొన్నారు.సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టిన శిశువుకు తల్లిపాలే అమృతం అని, తల్లి ముర్రుపాలు బిడ్డకు టీకా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు శాంతమ్మ, హసీనా, రాధా, ప్రవల్లిక ఆ అంగన్వాడీల పరిధిలోని ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

